చేనేతకు తీపి కబురు

● చేనేత సంఘాలకు సకాలంలో చెల్లింపులు ● ఆప్కో చైర్మన్ చిల్లపల్లి వెంకట నాగ మోహనరావు

అమరావతి, ఆంధ్రప్రభ: విక్రయాలకు సంబంధించిన నగదు చేనేత సంఘాలకు సకాలంలో చేరేలా నూతన విధానాన్ని అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్టు ఆప్కో చైర్మన్ చిల్లపల్లి నాగవెంకట మోహన రావు తెలిపారు. తాజా ప్రక్రియలో చేనేత సంఘాలు, ఆప్కో సైతం అతి తక్కువ లాభాలను మాత్రమే పొందగలుగు తాయని అయితే చేనేత కార్మికులను సకాలంలో బకాయిలు చేరటం వల్ల వారికి చేతినిండా పనిదొరుకుతుందన్నారు. విజయవాడ ఆప్కో కేంద్ర కార్యాలయంలో సోమవారం ఈ అంశానికి సంబంధించి చీరాల, మదనపల్లి, చల్లపల్లి, వెంకటగిరి ప్రాంతాలకు చెందిన చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో చిల్లపల్లి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ కన్ సైన్ మెంట్ విధానంలో సరుకు నిల్వలను సమకూర్చుకుని, వాటిని అతి తక్కువ లాభదాయకతతో విక్రయించి సంఘాలకు బకాయిలు లేకుండా చూస్తామన్నారు. సంస్థ ఉపాధ్యక్షు రాలు, నిర్వహణా సంచాలకురాలు చదలవాడ నాగరాణి మాట్లా డుతూ కన్సైన్మెంట్ విధానంలో వివిధ రకాల చేనేత, ఫ్యాన్సీ వెరైటీల క్రయ విక్రయాలు జరిపి జీఎస్టీతో కలిపి ఒక్క నెలలోనే చెల్లింపులు చేస్తామన్నారు. మరోవైపు ఈ విధానం వల్ల అందుబాటు ధరలలో ఆధునిక వస్త్రశ్రేణి వినియోగదా రులకు అందుబాటులో ఉంటుందన్నారు.కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సంయుక్త సంచా లకులు, ఆప్కో జిఎం కన్నబాబు, సంయుక్త సంచాలకులు మైసూర్ నాగేశ్వరరావు, రాష్ట్ర మార్కెటింగ్ అధికారి రమేష్‌బాబు, డివిజినల్ మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా చేనేత సంఘాల బలోపేతానికి కృషి చేయాలని అయా సంఘాల ప్రతినిధులు కోరారు.

నేటి నుంచి బీజేవైఎం యువ సంఘర్షణ యాత్రలు

అమరావతి, ఆంధ్రప్రభ:రాష్ట్రంలోని యువత సమ స్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ యువ మోర్చా చేపట్టిన యువజన సంఘర్షణ యాత్ర మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని నాలుగు జోన్లుగా విభజించి నిర్వహిస్తున్న సంఘర్షణ యాత్రను ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించనున్న యువ సంఘర్షణ యాత్రను తిరుపతి పట్టణంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు లాంఛనాంగా ప్రారంభించ నున్నట్లు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కేతినేని సురేంద్ర మోహన్ తెలిపారు. తిరుపతిలో ప్రారంభించే రెండు యాత్రల్లో ఒకటి ఈ నెల 14న విజయవాడకు, రెండోది 12వ తేదీన కర్నూలుకు చేరుతుంది. 3వ తేదీన మచిలీపట్నంలో ప్రారంభించనున్న మూడు యాత్ర 13వ తేదీన రాజమండ్రికి చేరుతుంది. 4న శ్రీకాకుళం నుంచి ప్రారంభించే నాలుగో యాత్ర 11వ తేదీన విశాఖపట్టణంలో ముగుస్తుందని కేతినేని సురేంద్ర మోహన్ తెలిపారు. ఈ నెల 21న విజయవాడలో భారీ బహిరంగ సభను నిర్వహించడం ద్వారా యాత్రను ముగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



నైపుణ్యంతో వలసలకు కళ్ళెం

● నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పించేలా పరిశ్రమలతో ఒప్పందం ● ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న స్కిల్‌హబ్స్ ● గ్రామస్థాయికి నైపుణ్యాన్ని తీసుకెళ్ళడమే లక్ష్యం

అమరావతి, ఆంధ్రప్రభ: నిరక్ష్యరాస్యులకు పనిలో నైపుణ్యాన్ని పెంపొందించి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అడుగులు వేస్తోంది. కనీస చదువు లేకపోవడంతో తూర్పు, పశ్చిమ గోదావరి, అనంతపురం, కడప ప్రాంతాల నుంచి అధికశాతం మంది పొట్టచేత పట్టుకొని ఉపాధి కోసం గల్ఫ్ బాట పడుతున్నారు. కుటుంబాలకు, అయినవాళ్ళకు దూరంగా వెళ్ళి కొన్ని సందర్భాల్లో ప్రమాదాల భారిన పడుతు న్నారు. ఆరోగ్యాలను ఫణంగా పెట్టి అక్కడ అరకొరగా సంపాదించే సొమ్ము కుటుంబ అవసరాలకు అక్కరకు రాని పరిస్థితి నెలకొంది. ఉన్న ఊళ్ళో ఉపాధి దొరక్క పోవడం వల్ల ఊళ్ళు ఖాళీ అవుతు న్నాయి. దీంతో పల్లెలు వెలవెలపోతున్నాయి. ఈపరిస్థితుల్లో పల్లె యువతకు నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వలసలకు కళ్ళెం వేయాలని ప్ర భుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఆటోమొబైల్, ఎలక్ట్రీషన్, ప్లంబింగ్, నిర్మాణ రంగాల్లో మెరుగైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నది ప్రభుత్వ ఆలోచన. పేద గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన(డీడీయుజికెవై) పథకం కింద సంఘటిత రంగాలలో ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. నైపుణ్యాన్నిగ్రామస్థాయికి తీసుకు వెళ్ళడంతో పాటు పాఠశాల డ్రాప్ అవుట్స్, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సాంకేతిక,సాంకేతికేతర కోర్సులకు చెందిన విద్యార్థుల కోసం నియోజకవర్గానికి ఒక స్కిల్ హబ్ చొప్పున 175 నియోజక వర్గాల్లో స్కిల్‌హబ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. తొలి విడతగా ఆగస్ట్ 15న 66 స్కిల్‌హబ్స్‌ను ప్రారంభిస్తున్నారు. రాష్ట్రంలో 525 డిగ్రీ కళాశాలల ద్వారా 102 సీఎం సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ఏడాది 26 జిల్లాల్లో 312 జాబ్‌మేళాలు, స్కిల్ కనెక్ట్ డ్రైవ్‌లు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ప్రతి నెలా మంగళవారం స్కిల్ కనెక్ట్ డ్రైవ్, శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించారు. ఈ ఏడాది లక్షమందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకోసం తిరుపతిలో ఒక నైపుణ్యాభివృద్ధి విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పడంతో పాటు వేర్వేరు ప్రాంతాల్లో 30 స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలలు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి చొప్పున వీటిని ఏర్పాటు చేయనున్నారు.

పరిశ్రమలకు భాగస్వామ్యం

స్కిల్ హబ్స్ ద్వారా ఇచ్చే శిక్షణలో పరిశ్రమలను భాగస్వామ్యం చేశారు. స్థానిక పరిశ్రమల డిమాండ్‌కు అనుగుణంగా, ఇతర రాష్ట్రాల్లో ఉపాధికి అవకాశం ఉన్న కోర్సులు, స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. 262 కంపెనీలతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ శిక్షణ పొందిన విద్యార్థులకు 80 శాతం ఉపాధి కల్పించేలా పరిశ్రమలతో ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో 14 లక్షల మందికి 36 సెక్టార్ల ద్వారా శిక్షణ ఇచ్చారు. మల్టీనేషనల్ కంపెనీలతో ఒప్పందాల ద్వారా మంచి నైపుణ్యం అందేలా చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఒక్కో విద్యార్థికి శిక్షణ నిమిత్తం రూ.16,500 చొప్పున ఖర్చు చేస్తున్నారు. 300 గంటల నుంచి 400 గంటల పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఏడాదికి ఒక్కో స్కిల్ హబ్ నుంచి నాలుగు బ్యాచ్‌లకు శిక్షణ పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించారు. భవిష్యత్‌లో ఉద్యోగ,ఉపాధి అవకాశాలకు దోహ దపడేలా శిక్షణా కార్యక్రమాలను రూపొంది స్తున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం సీఎస్ఆర్ ఫండ్స్‌తో 20 ఐటీ ల్యాబ్‌లను ఏర్పాటు చేయను న్నారు. విద్యా సంస్థలు, వివిధ రంగాల నిపుణులు, పేరుగాంచిన శిక్షణా సంస్థల్ని భాగస్వా ములను చేసి పరిశ్రమలను సన్నద్ధం చేయ డంలో భాగంగా యువ తకు నైపుణ్య స్థాయిని పెంచడంతో పాటు క్లస్టర్ ఆధారిత విధానాన్ని అనుసరించే విధంగా చర్యలు చేపడు తున్నారు. శ్రీ సిటీ, టెక్స్‌టైల్ రంగాల్లో ఉన్న ఖాళీలను గుర్తించి స్కిల్ వర్కర్లకు ఉద్యోగ అవకా శాలు కల్పించాలని కార్యాచరణ రూపొందించారు. ఎంఎన్‌సిల తోడ్పాటుతో సుమారు25 అత్యాధునిక ల్యాబరేటరీల స్థాపన, ప్రజ లకు సాఫ్ట్ స్కిల్స్ డిజిటల్ అక్షరాస్యత శిక్షణలను అందించాలని నిర్ణయించారు. 50 వేల మందికి సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ నిచ్చి ఐటీ కొలువుల్లో చోటు కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

నైపుణ్యాభివృద్ధితో ఉద్యోగ అవకాశాలు

సృజనాత్మకత, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వకపోతే పారిశ్రా మికంగా వెనకబడే ప్రమాదం ఉందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. విభజన తరువాత ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు పరిశ్రమలకు ప్రాణం పోయడం అత్యవసరమని భావిం చింది.పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యా లను ప్రస్తుతం అందు బాటులో ఉన్న మానవ వనరుల్ని పెంపొం దించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలెట్టింది. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలకు నిపు ణులైన కార్మికుల్ని సమకూర్చే విధంగా చర్యలు చేపట్టారు. నైపు ణ్యాభివృద్ధిని పెంపొందించడం ద్వారా స్థానికులకు ఉద్యోగ అవకా శాలు మెరుగుపర్చాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఇందుకోసం ఆంధ్ర ప్రదేశ్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫ్ లోకల్ కాండిడేట్స్ ఇన్ ద ఇండస్ట్రీస్ , ఫ్యాక్టరీ యాక్ట్ 2019ని తీసుకు వచ్చింది. దీని ద్వారా పరిశ్రమల్లో 75 ఉద్యోగాలు స్థానికులకు చెందాల్సి ఉంటుంది. తద్వారా పారిశ్రా మికాభివృద్ధితో పాటు నిరుద్యోగ సమస్యను పరిష్కరించి నట్లవు తోందన్నది అంచనా. ప్రతి సంవత్సరం నాలుగు లక్షల మందికి స్కి ల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ నిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేదిశగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాచరణ రూపొందించింది.

చంద్రబాబువి బురద రాజకీయాలు

మంత్రి రోజా

తిరుమల, ప్రభన్యూస్: శ్రీవారి ఆశీస్సులతో మంత్రి ప దవి దక్కిందని, రాష్ట్రంలోని ప్రజలకు సేవచేసే భాగ్యం దక్కిందని మంత్రి రోజా ఆనం దం వ్యక్తం చేశారు. సోమవా రం ఉదయం ఆమె తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆల యం వెలుపల విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ నెరవేరుస్తున్నా రన్నారు. వరదలతో కష్టాల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకుందన్నారు. ప్రజలను ఆదుకోవడాన్ని జీర్ణించుకోలేని చంద్రబాబు బురద రాజకీయాలు చేశారని మండి పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేయలేని చంద్ర బాబు తిరిగి అధికారంలోకి వస్తే పోలవరాన్ని పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వ డం హాస్యాస్పదం అని విమర్శించారు. తన సొంత నియోజకవర్గం కుప్పాన్ని అభి వృద్ధి చేయలేని చంద్రబాబు, అధికారంలోకి వచ్చాక ముంపు మండలాలని జిల్లా గా మారుస్తానని చెప్పినా చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాబో వు ఎన్నికల్లో చంద్రబాబుకు ఆ 23 సీట్లు కూడా రావని ఆమె జోస్యం చెప్పారు.

విలీన మండలాల ప్రజలపై చంద్రబాబు కపట ప్రేమ

విశాఖపట్నం, ప్రభన్యూస్ బ్యూరో : ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన మండలాల ప్రజలపై తెలుగుదేశం నేత చంద్రబాబు నాయుడు ఎక్కడలేని ప్రేమ కురిపించడం ఒక వింత అని వైసీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి ,రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి అన్నారు. సోమ వారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశా లపై ఆయన స్పందించారు. తండ్రి చంద్రబా బు పిలుపునకు స్పందించి తన సొంత నియోజకవర్గం మంగళగిరి నుం చి తన వంతుగా బియ్యం, కూరగాయలు పంపినట్టు లోకేష్ గొప్పలు చెప్పుకోవడం మరో విశేషమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే కేసులంటే తమకు భయమే లేదని ఈ మధ్య లోకేష్ మీడియాకు చెబుతున్నాడని మరి, అంత నిజాయితీ పరులు, ధైర్యవంతులు అయితే తమపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సీబీఐ దర్యాపు జరగకుండా ఆయన తండ్రి చంద్రబాబు ఎందుకు కోర్టులు చుట్టూ తిరిగి స్టేలు తెచ్చుకున్నారో లోకేష్ బాబు చెప్పగలడా? అని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో లక్ష కోట్లకు పైగా ఖర్చులకు లెక్కలే లేవని తెలిసినాఈ మీడియా ఎందుకు ప్రశ్నించాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. దేశంలోనే అత్యధిక పెన్షన్లు ఇస్తున్నది మన ఏపీలోనే అని విజయ సాయిరెడ్డి అన్నారు.ఉదయాన్ని అర్హులైన ఇంటి వద్దకే వెళ్లి ఫించన్లు పంపిణీ చేసే ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు.

బాధలు చెప్పుకొంటే బెదిరింపులా?

ట్విట్టర్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు



అమరావతి, ఆంధ్రప్రభ:గోదావరి వరదలతో సర్వం కోల్పోయిన బాధితులకు మానవతా హృద యంతో సాయం చేయాల్సింది పోయి, వాళ్ళ కష్టా లను తనతో చెప్పుకొన్నందుకు బెదిరిస్తారా అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ట్విట్టర్ వేది కగా స్పందించిన ఆయన వేలేరుపాడు పర్యట నలో తమకు వరద సాయం అందలేదని చెప్పుకొన్న బాధి త మహిళలను పునరావాస కేంద్రం నుంచి వెళ్లగొ ట్టడం, పైగా బెదిరించడం దారుణమని మండిపడ్డారు. వైసీపీ నేతల క్రూరత్వం తెలిసిందేనని, రెవెన్యూ ఉద్యోగులు కూడా వారికి వంత పాడటం ఆశ్చర్యం కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. మనమేమన్నా ఆటవిక యుగంలో ఉన్నామా అని, ప్రతిపక్షనేతలకు కష్టాలు చెప్పుకొన్నందుకు ప్రతీకార చర్యలా అనినిలదీశారు. ప్రజలను ఆదుకోకుండా తప్పు చేసింది మీరు కాదా అని, వైసీపీ నేతల శాడిజాన్ని ఖండిస్తు న్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

ఆ బాలుడికి మంకీపాక్స్ నెగిటివ్

● జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ప్రభావతి

గుంటూరు, ప్రభన్యూస్ :మంకీపాక్స్ లక్షణా లతో జీజీహెచ్‌లో చేరిన ఏమిదేళ్ల బాలుడికి నెగిటివ్ వచ్చిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తెలిపారు. మంకీపాక్స్ అనుమానిత లక్ష ణాలతో రాహుల్ నహక్(8) జీజీహెచ్‌లో చేరాడు. చికిత్స పొందుతున్న రాహుల్ నుంచి జీజీహెచ్ అధి కారులు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం శాంపిల్స్ సేకరించారు. ఒడిశాకు చెందిన బనిత నహక్, గౌడ నహక్‌లు తమ కుమారుడు రాహుల్ నహక్‌తో కలిసి ఒడిశా నుంచి యద్లపాడు స్పిన్నింగ్‌మిల్లుకు కొద్ది రోజుల కిందట వచ్చారని పేర్కొన్నారు. ఒం టిపై గుల్లలు రావడంతో చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్‌కు తీసుకు వచ్చా రని, ప్రత్యేక వార్డులో బాలుడిని అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బాలుని నుంచి రక్త నమూనాలను సేకరించి పుణెలోని వైరాలజీ ల్యాబ్ కు పంపిం చామని ఆమె చెప్పారు. ల్యాబ్ నివేదిక ప్రకారం నెగిటివ్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. ప్రస్తుతం బాలుని ఆరోగ్య పరిస్థితి సాధారణంగా ఉందని ఆమె వివరించారు.

విలీనాల వల్ల విద్యార్థులకు ఇబ్బంది ఉండదు

● జాతీయ విద్యా విధానంతో విద్యారంగంలో సంస్కరణలు ● రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్

అమరావతి, ఆంధ్రప్రభ:విద్యార్థులకు ఇబ్బంది కలిగించే విధంగా తరగతుల విలీనాలను చేయడం జరగదని, సమస్యలను అన్నింటినీ పరిష్కరించిన తరు వాత మాత్రమే తరగతుల విలీనం చేయడం జరుగు తుందని పాఠశాల విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ వెల్లడించారు.తరగతుల విలీనాలపై విద్యా ర్థులను, తల్లిదండ్రులను మరియు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా పలు మాధ్య మాల్లో వార్తాంశాలను, ప్రచురించడం సరికాదన్నారు.. సోమవారం సచివా యంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ప్రాథమికస్థాయిలో విద్యార్థులకు గట్టిపునాది వేసేందుకే తరగతుల విలీనాన్ని చేయడం జరుగుచున్నదని, ఇది పాఠశా లల విలీనం కాదని ఆయన స్పష్టంచేశారు. జాతీయ విద్యా విధానానికి అనుగు ణంగా ఫౌండేషన్ లిట రసీ అండ్ న్యూమరసీ అమల్లో భాగంగానే ఈ తరగతుల విలీన ప్రక్రియను చేపట్ట డం జరిగిందన్నారు. ఈ ప్రక్రియకు ముందు అన్ని ఉపాధ్యా య సంఘాల ప్రతిని ధులు, శాసన సభ్యులు, స్టేక్ హోల్డర్ల తో పలు మార్లు సమా వేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను, సూచలను తీసుకొన్న తదుపరి మా త్రమే ఈ విలీన ప్రక్రియను నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్ వాడీ పిల్లలకు ప్రీనర్సరీ భోదించే తరగతులను ఒకటి, రెండు తరగతులతో విలీనం చేసి పి.పి.1 మరియు పి.పి.-2 పాఠశాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అదే విధంగా మూడు నుండి ఐదో తరగతి విద్యార్థులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేస్తూ సబ్జెక్టు టీచర్లతో వారికి విద్యా బోధన జరుగుచున్నదన్నారు.

ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసేది లేదు

విలీన విధానం అమలు వల్ల ఉపాధ్యాయ పోస్టులను రద్దుచేయడం జరగదని రాజశేఖర్ స్పష్టం చేశారు. ఈ విధానం వారికి ఎంతో మేలు జరుగుచున్న దన్నారు. దాదాపు 8,232 ఎస్.జి.టి.లను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించడం జరుగుచున్నదని, అదనంగా పెద్ద సంఖ్యలో హెచ్.ఎమ్.పోస్టులను కూడా మంజూ రు చేయడం జరు గుచున్నదన్నారు. అదే ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక హెచ్.ఎం., పి.ఇ.టి.తో పాటు తొమ్మిది మంది సబ్జెక్టు టీచర్లు ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి ఉపాధ్యాయునికి వారానికి 36 పీడియడ్లు మించకుండా చూడటం జరుగుచు న్నదని, ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు ఎవరికీ అన్యాయం జరుగదని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నాడు-నేడు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేయడం జరుగుచున్నదన్నారు. సమావేశంలో పాఠశాల విద్యా శాఖ కమీషనర్ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఆహార భద్రతకు ప్రభుత్వం తూట్లు

రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్లకు టీడీపీ వినతులు

అమరావతి, ఆంధ్రప్రభ: వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఆహార భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఉచిత బియ్యం పంపిణీలో చేస్తున్న మోసం, రేషన్ కార్డుల ఎగవేత, రేషన్ షాపుల్లో ఇచ్చే సరుకుల కుదింపు, ధరల పెంపు, ధరల నియంత్రణలో వైఫల్యాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. అనంతరం తహసీల్దార్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. కేంద్ర ప్ర భుత్వం పేదల ఆకలి తీర్చేందుకు ఉచిత బియ్యం పథకాన్ని ప్రవేశపెడితే.. ఏప్రిల్ నుంచి బియ్యం పంపిణీని నిలిపివేయడం దారుణమన్నారు. నాలుగు నెలలుగా పథకాన్ని నిలిపివేసి, ఈ నెల చేపట్టే పంపిణీలో కూడా కొంత మందికి మాత్రమే పంపిణీ చేయడాన్ని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ఉచిత బియ్యం పంపిణీని కార్డుదారులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 1.47 కోట్ల రేషన్ కార్డులు అందుబాటులో ఉంటే.. ఈ ప్రభుత్వం వచ్చాక కార్డుల్ని అడ్డగోలుగా తొలగించడం దుర్మార్గమన్నారు. రేషన్ కార్డులను పునరుద్దరించాలని, రేషన్ షాపుల్లో గత ప్రభుత్వ హయాంలో ఇచ్చినట్లుగా బియ్యం, కందిపప్పు, పంచధార, గోధుమలు, గోధుమ పిండి, చిరుధాన్యాలు, వంట నూనె, ఉప్పు వంటి సరుకుల పంపిణీని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. రేషన్ షాపుల్లో కందిపప్పు, పంచధార ధరల్ని పెంచడాన్ని ఆక్షేపించారు. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు రూ. 3వేల కోట్లు బడ్జెట్లో పెడతామని మేనిఫె స్టోలో పెట్టిన సీఎం జగన్ ఇప్పుడు ధరల నియంత్రణను గాలికి వదిలేశారన్నారు. ప్రభుత్వం మాయ మాటలతో కాలం గడపాలని చూస్తే.. ప్రజల తరపున తెలుగుదేశం పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కార్యక్రమాల్లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, నిమ్మకాయల చినరాజప్ప, కిడారి శ్రావణ్, గొల్లపల్లి సూర్యారావు, దేవినేని ఉమా, పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున, గుమ్మడి సంధ్యారాణి, బుద్దా నాగజగదీష్, రెడ్డి అనంతకుమారి, గన్ని వీరాంజనేయులు, తోట సీతారామలక్ష్మి, గొల్లా నరసింహ యాదవ్, పులివర్తి నాని, అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి భవాని, నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, ఎమ్మెల్సీ అంగరరామ్మో హన్, దొరబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జగన్‌రెడ్డి మద్యం పరవళ్లు

ఇష్టారాజ్యంగా బార్లకు అనుమతులు

అమరావతి,ఆంధ్రప్రభ :మద్యపాన నిషేధం చేస్తామన్న జగన్ రెడ్డి హామీలు ఏమయ్యా యని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజనాథ్ ప్రశ్నించారు. మూ డు సంవత్సరాల క్రితం జగన్ రెడ్డి అధికారంలోకి రావడానికి చెపి న మాట లు, చేసిన మోసాల్లో ప్రధానమైంది మద్య పాన నిషే ధమని, కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతోం దని ఆవేదన వ్యక్తం చేసిన జగన్ మద్యాన్ని ఫైవ్ స్టార్ హోటళ్లకే పరిమితం చేస్తా మని, మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతా మని వైసీపీ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక మూడు దశల్లో మద్యాన్ని నిషేదిస్తామని ఇప్పుడు ఇష్టా రాజ్యంగా బార్లకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నిం చారు. రాష్ట్రంలో 1672 మంది మద్యం షాపులకు నమో దు చేసుకోగా, ఒత్తిళ్లతో చివరికి 1158 మందే బరిలో మిగిలారని, వారిలోనూ చాలా మందిని వివిధ మార్గా ల్లో వేలం నుం చి తప్పించడంతో తక్కువ ధరలకే లైసెన్స్‌లు దక్కించుకున్నారన్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా బార్లకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాలు అధికార నేతలకు చేరాయని, కొత్తవారు పోటీకి రాకుండా చేయడంలో నేతలు, సిండికేట్లు సఫలమయ్యార న్నారు.

ఇంగ్లీష్ బోధనపై యూపీ ఆసక్తి

మూడు రోజులపాటు ఏపీలో పర్యటించనున్న ఆ రాష్ట్ర బృందం

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో అమలవుతున్న ఇంగ్లీష్ మీడియం విధి విధానాలు అధ్యయనం చేసేందుకు ఉత్తరప్రదేశ్ నుంచి బృందం 3 రోజులపాటు రాష్ట్రంలో పర్యటిస్తుందని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ డా. బి. ప్రతాప్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరప్రదేశ్ ప్రయాగలోని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శుక్ల, కుల్‌దీప్ పాండే మొదటి రోజు పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈడుపుగల్లు ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారని తెలిపారు. విద్యార్థుల ఉచ్చారణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అనుసరిస్తున్న ఇంగ్లీష్ మీడియం బోధన విధానాలు, ద్వి భాషా పుస్తకాలు, వృత్యంతర శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారని పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనలో మెళకువలను అడిగి తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డా. స్కంద్ శుక్లా ప్రిన్సిపాల్, ఎస్సీఈఆర్టీ లెక్చరర్ సరికొండ సతీష్, హెచ్ఎంలు దుర్గాభవాని, సురేష్, పద్మ బాయి, ఎంఈవో కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.

టెన్త్ సప్లిమెంటరీ ఫలితాలు రేపు

అమరావతి, ఆంధ్రప్రభ: పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ, బెటర్‌మెంట్ ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. పదో తరగతి పరీక్షల ఫలితాలు విడు దలైన నెల రోజుల్లోనే జూలైలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన విష యం తెలిసిందే. బుధవారం ఉదయం పది గంటలకు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఫ